# కర్నూలు | నంద్యాల వార్త

15 అక్టోబర్ 2025 బుధవారం పేజీలు 4




## ప్రధాన మంత్రి పర్యటన.. ఏర్పాట్ల పై చర్చ

**: రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత.. మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్య రాణి**

**కర్నూలు అక్టోబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి**

ఈ నెల 16 న కర్నూలు జిల్లాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న నేపథ్యంలో నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భద్రతా చర్యల పై ఆరా తీసి ఉన్నతస్థాయి పోలీసు అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ మరియు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ,.. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా, సమన్వయంతో కొనసాగాలని" అధికారులను ఆదేశించారు. భద్రతా వ్యవస్థల పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, కమ్యూనికేషన్ సౌకర్యాలు, ప్రజా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐజి సత్యయేసుబాబు, డిఎస్పీ బావన ఉన్నారు.

## కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం

**కర్నూలు, హాస్పిటల్ అక్టోబర్ 14: ప్రభాతవార్త**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో అక్టోబర్ 16న జరగనున్న "సూపర్ జీఎస్‌జీ - సూపర్ సేవింగ్స్ మహాసభ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు కర్నూలు స్టేట్ గెస్ట్ హౌస్‌లో కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కర్నూలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, జనసమీకరణ, రవాణా తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, పి. నారాయణ, బీ.సి. జనార్ధన్ రెడ్డి, కె. అచ్చెన్నాయుడు, సత్యకుమార్, రాం ప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, శ్రీమతి వంగలపూడి అనిత, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బి. నాగరాజు, ఎంఎల్సీ బీద రవిచంద్ర, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు చింతా సురేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమహంస, నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, ఆదోని నాయకులు కె. ఉమాపతి నాయుడు, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్, శ్రీశైలం ట్రస్ట్ సభ్యురాలు శ్రీమతి జె. రేఖా గౌడ్, బీజేఎమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హంద్రీనీవాతో.. సీమకు జలసిరి..!



**రాయలసీమలో జలసిరి తాండవిస్తోంది. హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలోని చెరువులకు కృష్ణాజలాలు చేరుతున్నాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించిన వివరాల ప్రకారం, హంద్రీనీవా ఆయకట్టు పరిధిలోని 517 చెరువులలో 299 చెరువులను కృష్ణాజలాలతో నింపినట్లు తెలిపారు. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను మంత్రి అభినందించారు. ప్రాజెక్టు చివరనున్న కుప్పం వరకు కృష్ణాజలాలు నిరవధికంగా చేరేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.**

● **మంత్రి నిమ్మల రామానాయుడు**

**కర్నూలు, అక్టోబర్ 14ప్రభాతవార్త :**

గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని, అయితే కూటమి ప్రభుత్వం ఏడాది వ్యవధిలోనే ఆ పనులను పూర్తిచేసిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 961 టిఎంసీల సామర్థం ఉండగా, ప్రస్తుతం 844 టిఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు. అంటే 87.86 శాతం నీటి నిల్వ సామర్థ్యాన్ని సాధించామని చెప్పారు. రాయలసీమలోని 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయని, వీటికి అనుబంధంగా ఉన్న 517 చెరువులలో 174 పూర్తిగా, 125 పాక్షికంగా మొత్తం 299 చెరువులు నింపినట్లు తెలిపారు. మిగిలిన చెరువులను ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి నాటికి నింపుతామని చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.3,850 కోట్ల రూపాయలు వ్యయం చేసినట్లు, 738 కిలోమీటర్ల దూరం వరకు కృష్ణాజలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం చరిత్రాత్మక ఘట్టమని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలోని చెరువులను నింపే బాధ్యతను ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులకు అప్పగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు, తహసిల్దార్లు, వీఆర్వోలు వంటి అధికారులు సక్రియంగా పాల్గొంటారని చెప్పారు. గత వైకాపా పాలనలో ప్రాజెక్టులపై ప్రదర్శనాత్మక కార్యక్రమాలే ఎక్కువగా జరిగాయని మంత్రి విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వాస్తవంగా పనిచేస్తూ ఫలితాలను చూపుతోందని పేర్కొన్నారు. "గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తున్నారు, చేసిందే చెబుతున్నారు" అని రామానాయుడు వ్యాఖ్యానించారు. హంద్రీనీవా రెండోదశలో మడకశిర బ్రాంచ్ కాలువ పనులు పూర్తిచేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజకవర్గాలకు నీరందించే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీవా, తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు నీటిని త్వరలో తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి ఆశయమని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ చీఫ్ నరసింహామూర్తి, సిఈలు కబీర్ భాషా నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కర్నూలుకు చేరుకున్న.. రాష్ట్ర డిజిపి

**: మర్యాద పూర్వకంగా కలిసిన కర్నూల్ జిల్లా ఎస్పీ.**



**కర్నూలు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

అక్టోబర్ 16 తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూల్ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై మంగళవారం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కర్నూల్ నగరంలోని బి.క్యాంప్ దగ్గర ఉన్న పోలీసు అతిథి గృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఏపీ రాష్ట్ర డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ను అందచేశారు.

## శ్రీశైలం వచ్చే.. భక్తులందరికీ విజ్ఞప్తి

**: ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీశైలం రహదారి రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు**



**నంద్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్తప్రతినిధి**

ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించ బడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరినీ సహకారం అందించాలని కోరారు.

## ఉద్యోగాల పేరిట.. ఘరాన మోసం..!

**: 120కోట్లు వసూలు**
**: ఒక్కొక్కరితో 3.50లక్షలు వసూలు**
**: 6 నెలలకే బోర్డు తిప్పేసిన వైనం**
**: రోడ్డు ఎక్కిన బాధిత మహిళలు, పురుషులు**
**: న్యాయం చేసి కేసు నమోదు చేయండి**







**నంద్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్తప్రతినిధి**

సాఫ్టువేరు ఉద్యోగాలు ఇస్తామంటు మీరు ఏమి చదవుక పోయిన కేవలము మేము పంపిన సమాచారము ప్రజలకు చేరవేస్తే చాలు మీరు చేయవసిందల్లా రూ 3.50లక్షలు చెల్లిస్తే అందుకు ప్రతిపలంగా నెలకు రూ 45000 వేలు జీతమంటు నమ్మబలికి 6 నెలలకే బోర్డు తిప్పివే యడము బాదితులు రోడ్డెక్కిన వైనము మండల కేంద్రమైన దొర్నిపాడులో చోటు చేసుకుంది,. వివరాలోకి వెళ్లితో నంద్యాల జిల్లా అళ్లగడ్డ నియోజక వర్గంలోని మండల కేంద్రమైన దొర్నిపాడులో ఉద్యోగాలు ఇస్తామంటు మామా అల్లులు కలిసి నిరుద్యోగుల నుండి రూ 120కోట్లు వసలూ చేశారని బాదితులు అంటున్నారు. అనంతపురము జిల్లా తాడిపత్రి మండలంలోని యాళ్లనూరు గ్రామానికి చెందిన రాజారెడ్డి అనే వ్యక్తి మండల కేంద్రమైన దొర్నిపాడులో వీరారెడ్డి అనే వ్యక్తి కుమార్తెను వివాహము చేసుకున్నాడు, అయితే తన అల్లుడు హైదరాబదులో సాఫ్టు వేరు ఉద్యోము చేస్తున్నాడు సొంతముగా వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్సియల్ సీల్యూషన్ అనే కంపునీ పెట్టారని మామ వీరారెడ్డి 11 నెలల క్రిందట ప్రచారము చేసుకున్నాడు. అలాగే వీరారెడ్డి మరో అల్లుడు మహేశ్వరరెడ్డి కంపెనీలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అయన కూడా ప్రచారము చేవాడటా. ఉద్యోగములో చేరేందుకు ఎటువంటి విద్యాఅర్హతఅవసరము లేదని కేవలము సెల్‌ఫోన్ బ్యాంకు అకౌంటు ఉంటే చాలని కంపెనీ నుండి వచ్చిన సమాచరాము ఇతరులకు చేరవేయాలని అంతే అంటు నమ్మబలికించారుమందుగా 2.50లక్షలు చెల్లించాలని. అందుకు ప్రతిపలంగా కంపెనీ మీకు 40,45 వేలు జీతము ఇస్తుందని అశ చూపారు. దీనితో ముందుగా వీరారెడ్డి మహేశ్వరరెడ్డి బందువలను చేర్చుని వారికి రూ 40000 జీతము ఇచ్చారని బాదితులు అరోపించారు. దీనితో మండలంలోనే కాకుండా నంద్యాల, కర్నూలు, అనంతపురము కడప జిల్లాలో 5000మంది దాకా కంపెనీల్లో చేరామని అంటున్నారు. అనంతరము కంపెనీ లాబాలు వచ్చాయంటు గ్రామల్లోఏజెంట్లను ఏర్పాటు చేసుకుని 3.50లక్షలు వసూలు చేశారని అరోపించారు. దీనితో దాదాపు 120కోట్లు దాకా వసూలు చేసుకున్నారని బాదితులు వాపోయారు అయితే 6 నెలు పాటు జీతాలు ఇచ్చారు. అనంతరము బోర్డు తిప్సేశారని వాపోయారు. మా పిల్లలు ఎక్కడికి పోకుండా ఇంటి వద్ద ఉంటునే రూ 45000 వస్తాయనే అశతో బంగారు, ఇళ్లు పొలాలు తాకట్టు పెట్టి మరీ డబ్బులు చెల్లించామని బాదితలు వాపోయారు. చివరక జీతాలు చెల్లించక పోవడము వారి మోసము బయట పడిందన్నారు. దీనితో బాదితులు అందరూ కలిసి రోడ్డు ఎక్కారు. తమకు న్యాయం చేయాలని మహిళుల, పురుషులు మొత్తం 1000మంది దాకా బాదితులు రోడ్డు మీద బైటాయించడము 2గంటల పాటు ట్రాపిక్ జామ్ అయింది. దీనితో అళ్లగడ్డ సీఐ మురళీదరరెడ్డి బాదితులకు న్యాయం చేస్తామని హమీ ఇచ్చారు. అందులో బాగంగా నిందితులైన వీరారెడ్డి, రాజారెడ్డి మహేశ్వరరెడ్డి, శ్రీకాంతరెడ్డిలూ చీటింగ్ కేసు నమోదు చేశామని సిఐ మురళీదరరెడ్డి చెప్పారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లను పటిష్ఠంగా చేయండి - వీర పాండియన్

**: హెలికాప్టర్ ట్రైల్ రన్ సక్సెస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్ష సమావేశం**



**కర్నూలు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు సూచించారు. నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్, రాష్ట్ర స్థాయి అధికారులతో ఏర్పాట్లను సమీక్షిస్తూ మాట్లాడుతూ వీర పాండియన్ గారు హెలిప్యాడ్ పనులు పూర్తి అయ్యాయని, ట్రయల్ ల్యాండింగ్ విజయవంతంగా జరిగిందని తెలిపారు. హెలిప్యాడ్ విషయంలో అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వర్తించాలని, ఎస్పీజీ అధికారులతో సమన్వయం కలిగి ఉండాలని సంబంధిత ఇన్‌ఛార్జ్ అధికారులను ఆదేశించారు. వివిఐపి రూట్‌లో రాష్ట్ర, కేంద్ర మంత్రులకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభ ప్రాంగణం లోని ప్రతి గ్యాలరీ వద్ద తాగునీటి, శానిటేషన్, వైద్య సదుపాయాలు అందు బాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జ్ అధికారులను ఆదేశించారు. వివిఐపి ఎంట్రీకి గ్యాంగ్‌వే సిద్ధం చేసుకోవాలని, పార్కింగ్ ప్రదేశాల వద్ద ర్యాంపుల స్థితిని ట్రయల్ రన్ ద్వారా తనిఖీ చేయాలని సూచించారు. నేషనల్ హైవే నుండి సుమారు ఒక కిలోమీటర్ దూరం నుంచే పార్కింగ్ మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర సేవలకు సంబంధించిన వాహనాలు ఎక్కడా నిలిపివేయకుండా చూడాలని, సర్వీస్ వాహనాలపై స్పష్టమైన బ్యానర్లు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రతి పార్కింగ్ ప్రదేశం మరియు ముఖ్య ప్రాంగణాల వద్ద అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలని, ఐఏఎస్, రాష్ట్ర స్థాయి అధికారులందరికీ వాకీటాకీలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రజా ప్రతినిధుల వసతి, భోజన సదుపాయాలపై వివరాలు అందించారు.



## ప్రధానమంత్రి పర్యటన రాయలసీమకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది




**: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**కర్నూలు, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్లపై కర్నూలు ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి ఎంతో ప్రతిష్టాత్మకమని తెలిపారు. సభ విజయవంతం కావడం అందరి బాధ్యతగా పేర్కొంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రవాణా, పార్కింగ్, నీరు, వైద్య సదుపాయాలు, భద్రత, వేదిక ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ అధికారులు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. రోడ్లు, ట్రాఫిక్ మార్గాలు, వసతి, భద్రతా ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి ప్రజలు సౌకర్యంగా సభ ప్రాంగణానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూటమి పక్షాలు ఒకే దిశగా ఆలోచించి, సమన్వయ భావంతో పని చేయాలని మంత్రి సూచించారు. మనందరం ఒక జట్టుగా కృషి చేస్తే ఈ సభ చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి మరిన్ని అవకాశాలను తెస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ శ్రద్ధను, సమయాన్ని, కృషిని సభ విజయవంతానికి అంకితం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో సభ ప్రాంగణం, వేదిక రూపకల్పన, ప్రజల రాకపోకల మార్గాలు, పార్కింగ్ జోన్లు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్ష జరగగా, అవసరమైన మార్పులు, మెరుగుదలలపై చర్చించారు.



## జిందాల్ మైన్స్ ప్రమాదంలో సూపర్‌వైజర్ మృతి



**బేతంచెర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని కొమ్మూరు కొట్టాల సమీపంలో ఉన్న జిందాల్ మైన్స్‌లో మంగళ వారం చోటుచేసుకున్న ప్రమాదంలో సూపర్‌వైజర్ సింగసాని శ్రీకాంత్‌రెడ్డి (32) అనే వ్యక్తి మృతిచెందాడు. వివరాల మేరకు బేతం చెర్లకు చెందిన శ్రీనివాసరెడ్డి, లక్ష్మీదేవి కుమారుడైన శ్రీకాంత్‌రెడ్డి జిందాల్‌కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేయడంలో భాగంగా మైన్స్‌లో ఉండగా టిప్పర్ రివర్స్‌లో వచ్చి ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలకు గురైన శ్రీకాంత్‌రెడ్డిని కర్నూలు ప్రభుత్వ వైద ్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారని తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఈమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మోదీ ప్రభుత్వ సరళీకృత జిఎస్టీని.. ప్రజలందరు స్వాగతిస్తున్నారు

**-ఏపీ బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్**





**కర్నూలు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన సరళీకృత జిఎస్టీ విధానాన్ని ప్రజలందరు స్వాగతిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 16న కర్నూలు పర్యటన వస్తున ్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలితో పాటు వేధికను మాధవ్ స్వయంగా మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకి చిన్న పరిశ్రమలకి పెద్ద ఎత్తున ఊరటనిచ్చేవిధంగా ఈ సరళీకృత జిఎస్టీ ఉందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి శ్రీశైలం మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబ అమ ్మవారిని దర్శించుకున్న అనంతరం ఛత్రపతి శివాజి ధ్యాన మందిరాన్ని సందర్శిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కర్నూలులో ప్రజలనుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారన్నారు. సభకు వచ్చే ప్రజానికానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం మంచి వసతులు కల్పించడం జరుగుతుందని ఈసభ అనంతరం ప్రతిపక్షకాల నోరు మూతపడుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టెందుకు పరిశ్రమలు వస్తున్నాయని డబుల్ ఇంజిన్ సర్కార్ ఏవిధంగా పనిచేస్తుందో ఇదొక నిదర్శనంగా నిలుస్తుందన్నారు. పర్యటన విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగానికి మాధవ్ పలు సూచనలు చేశారు.

# ప్రధాని పర్యటన వ్యతిరేకిస్తు.. వామపక్షాలు గో బ్యాక్ నరేంద్రమోడీ..!

**బేతంచెర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**




రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామిలను అమలు చేయకుండా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్రంలో పర్యటించడాన్ని వ్యతిరేకిస్తు మంగళవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ప్రతినిధులు పాతబస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనాలు ప్రకటించకుండా కేవలం కంటి తుడుపు చర్యగా చేయబోయే జిఎస్టీ లబ్ది గురించి పర్యటించేందుకు వస్తున్న నరేంద్ర మోడీ గో బ్యాక్ అనే నినాదాన్ని ప్రజలందరు ముక్తకంఠంతో చెప్పాలన్నారు. రాయలసీమ సస్యశ్యామలం చేసే సిద్దేశ్వర అలుగు ప్రాజెక్టు, విశాఖ ఉక్కుప్రవేటీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధిప్రత్యేక ప్యాకేజి పోలవరం ప్రాజెక్టు రాజధాని నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి ఎలాంటి కృషిచేయపోగా విశాఖ ఉక్కుప్రైవేటీకరణను మొండిగా అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్న నరేంద్ర మోడీ గారడి చేసేందుకు రాష్ట్రానికి వస్తున్నారన్నారు. వీరిని ప్రజలందరు వ్యతిరేకించాలని కోరారు. 15న జిల్లా కేంద్రాల్లో జరిగే గో బ్యాక్ నరేంద్ర మోడీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ నాయకులు భార్గవ్, యల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, ఉదయ్, తిరుమలేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**– ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య డిమాండ్ – దేవనకొండలో రజకుల సర్వసభ్య సమావేశం**

**దేవనకొండ, అక్టోబరు 14, ప్రభాతవార్త;**



2024 ఎన్నికల మేనిఫెస్టోలో రజకులను ఎస్సీ జాబితాలోకి చేరుస్తామని చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారని, ఆ మాటను నిలబెట్టుకోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శులు ఎం.కారన్న, సి.రాజశేఖర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో రజక సంఘం నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి కారన్న, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలుగా ఉన్నాం, కానీ ఈ రాష్ట్రంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా రజకుల గురించి మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీ–ఏలో రజకులు ఉన్నారని, ఇక్కడ రజకులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా రజకులు వెనుకబడి ఉన్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ జాబితాలో ఏర్చాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు వస్తున్నారని, ఎన్నికల ముందు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబునాయుడు, పీఎం నరేంద్ర మోడీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నాయకులు బజారి, శ్రీనివాస్, రమేష్, వీరేష్, సీపీఐ మండల కార్యదర్శి నరసారావు తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండలో మోడల్ స్కూల్, బీసీ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి

**– మంత్రిని కలిసి సమస్యను విన్నవించిన టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్**

**దేవనకొండ, అక్టోబరు 14, ప్రభాతవార్త;**



దేవనకొండ మండలంలో బీసీ హాస్టల్ నిర్మాణం, మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని మంగళవారం ఆలూరుకు వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను ఆలూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి సమక్షంలో దేవనకొండ టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మండల కన్వీనర్ తెలిపారు.

# క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించండి

**– మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య**

**మంత్రాలయం, అక్టోబరు 14, ప్రభాతవార్త;**



క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన మంత్రాలయంలోని హెలిప్యాడ్ మైదానంలో రాంపురంరెడ్డి సోదరుల ఆదేశాల మేరకు దీపావళి పండగ సందర్భంగా భీమా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైఎస్సార్సీపీ నాయకుఉలు గుడికల్లు మారెప్పతో కలిసి ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు విన్నర్‌గా రూ.30 వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.20 వేలు నగదుతోపాటు ట్రోఫీలను అందజేస్తామని సర్పంచ్ తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్‌లు బాలు, ఈశ్వర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పప్పుశనగ విత్తన రిజిస్ట్రేషన్ ప్రారంభం

**– ఏఓ పవన్‌కుమార్**

**గడివేముల, అక్టోబరు 14, ప్రభాతవార్త ;**

గడివేముల మండలానికి 125 క్వింటాళ్ల పప్పుశనగ విత్తనాలు మంజూరయ్యాయని, కావాల్సిన రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి(ఏఓ) పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పప్పుశనగ పూర్తి ధర రూ.7800 కాగా, సబ్సిడీ రూ.1950 పోగా, రైతు వాటా క్వింటానికి రూ.5850 చెల్లించాల్సి ఉంటుందన్నారు. 20 కేజీల బస్తా పూర్తి ధర రూ.1560 ఉండగా, 25 శాతం సబ్సిడీ రూ.390 పోగా రైతు వాటా 20 కేజీల బస్తాకు రూ.1170 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక బస్తా రైతు ధర రూ.1170గా ఉందన్నారు. కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థి బస్సుల్లేక విద్యార్థుల అవస్థలు

**గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త ః**

గూడూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరైన సమయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాలు లేక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పేరుతో ప్రమేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాలను కల్పించింది కానీ ఇదే సౌకర్యాలను విద్యార్థులకు బస్సు సౌకర్యాలను కల్పించడంలో ఆర్టీసీ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని గూడూరు మండల విద్యార్థి సంఘాల నాయకులు ఆర్టీసీ అధికారుల వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయా గ్రామాల నుంచి ప్రతి రోజు పాఠశాలల్లో చదువుల కోసం వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థల సంఘాల నాయకులు ధనూష్, మనోహర్, రాఘవగౌడ్‌లు ఆందోళనవ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారుల వైపల్యం మూలంగా విద్యార్థులు పాఠశాల సమయాలకు అందులోక పోతున్నారన్నారు. గతంలో విద్యార్థులకు కోసం ఏర్పాటు చేసిన విద్యార్థులు బస్సులు ఎమైయ్యాయని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారుల స్పందించి విద్యార్థులకు కేటాయించిన విద్యార్థి బస్సులను తిరిగి పున:రుద్దరించాలని కోరుతున్నారు.




# లక్ష్మాపురం గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన డిసీఓ శ్రీదేవి

**పగిడ్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కో– ఆర్డినేటర్ శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు. గురుకులం పరిసరాలను, క్రీడామైదానం పరిశీలించారు. అదేవిధంగా నిర్మాణాత్మక మూల్యాంక (ఎఫ్–2) పరీక్షలు నిర్వహిస్తున్న గదులను తనిఖీ చేశారు. స్టాఫ్‌తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేశారు. గురుకులంలో ఏలాంటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎప్పుడైన ఉన్నత అధికారులకానీ, ప్రజాప్రతినిధులుగానీ వచ్చే అవకాశం వున్నందున జాగరూకతో ఉండేవిధంగా సూచుకోవాలనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మకు జిల్లా కో–ఆర్డినేటర్ ఐ.శ్రీదేవి సూచిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకబృదం పాల్గొన్నారు.

# పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షాకేంద్రాన్ని పరిశీలించిన మండల విధ్యాశాఖాధికారులు

**పగిడ్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్త :**



పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షాకేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డిలు పరిశీలించినట్లు మంగళవారం పాఠశాల ప్రధానోపధ్యాయులు కె.మదుసూధనరావు తెలిపారు. ఉదయం హిందీ, మధ్యాహ్నం సైన్స్ నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. నిర్మాణాత్మక మూల్యాంక (ఎఫ్–2) పరీక్షలు విద్యార్థి సామార్థ్యాన్ని దృష్టిలోవుంచుకుని పరీక్షు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంవత్సరంలో నాలుగు దఫాలు (ఎఫ్–2 ) పరీక్షలు నిరవహించడం జరుగుతుందనీ ఇది రెండవ దఫా పరీక్షలు నిర్వహిస్తున్నామనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూదనరావు తెలిపారు.

# పశువుల సంచారంపై చర్యలు తీసుకోవాలి

**– ఎస్‌డిపిఐ**

**మహానంది, అక్టోబర్ 14, ప్రభాతవార్త ః**



మహానంది పోలీస్‌స్టేషన్ పరిధిలో పశువుల సంచారంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో ఆర్జీ సమర్పించినట్లు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులను కలిసి ఈ సమస్యను వెంటనే పరిస్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈసందర ్భంగా ఎస్‌డిపిఐ ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం మాట్లాడుతూ ఈసమస్యపై తగిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు కరిముల్లా, శ్రీశైలం అసెంబ్లీ కమిటీ సభ్యులు రఫీ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు వెండి సొమ్ము అప్పగింత

**మహానంది, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**



స్వామివారి దర్శనానికి వచ్చిన ఆలయపరిసర ప్రాంతాల్లో జారవిడుచకున్న వెండి వస్తువులను భక్తులకు దేవస్థానం ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య అప్పగించారు. మంగళవారం కర్నాటక రాష్ట్రం హుబ్లికి చెందిన నేత్రవతి హిర్‌మెట్ అనే మహిళ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనార్థం మహానంది క్షేత్రానికి వచ్చారు. ఈసందర్భంగా మహానంది క్షేత్ర పరిధిలో దాదాపు పావు కిలో కలిగిన వెండి అభరణాలు పర్సును జారవిడుచుకున్నారు. గమనించిన టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య మైకు ద్వారా సమాచారం ప్రచారం చేశారు. విధుల్లో ఉన్న హోంగార్డు శంకర్ నాయక్ బాధితులను గుర్తించి వారి నుండి నమూనాలు సేకరించి సమాచారం అందించడంతో డోనేషన్ కౌంటర్ వద్ద భక్తులకు వెండి అభరణాన్ని అందజేశారు. ఈసందర ్భంగా భక్తరాలు దేవస్థానం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో శిరిష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల... విద్యాభివృద్ధికి కృషి చేయండి....

**– ఎస్‌ఎంసీ చైర్మన్ బోయ రాము**

**హొళగుంద, అక్టోబరు14, ప్రభాతవార్త;**



పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి నూతనంగా మెగా డీఎస్సీ ద్వారా వచ్చిన ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎస్‌ఎంసీ చైర్మన్ బోయ రాము అన్నారు. ఈ సందర్భంగా మంగళారం హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మెగా డీఎస్సీ–2025 ద్వారా ముగ్గురు ఉపాధ్యాయులు రావడంతో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ చైర్మన్ రాము మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది, విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. పెద్దహ్యాట ప్రాథమిక పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను నియమించినందుకు కూటమి ప్రభుత్వానికి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులకు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరంగ, మల్లయ్య, సోమశేఖర్‌గౌడ్, మాల వీరభద్ర, మల్లికార్జున, పంపయ్యస్వామిలు నూతన ఉపాధ్యాయులకు శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మేనకారాణి, ఆయా లక్ష్మి, వంట ఏజెన్సీ మునెమ్మ, గ్రామస్తులు తమ్మన్న, శ్రీకాంత్, అడివప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్యసమావేశము

**– ఎంపిడిఓ సుమిత్రమ్మ**

**పగిడ్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్త :**



స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుమిత్రమ్మ తెలిపారు. మంగళవారం సాయంత్రము ఎంపిడిఓ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశము ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షన నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల సర్వసభ్యసమావేశానికి జెడ్పీటిసి, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులందరు హాజరుకావాలనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ కోరారు.

# గో బ్యాక్ నరేంద్ర మోడీ సిపిఐ, సిపిఎం నిరసన

**బనగానపల్లె, అక్టోబర్ 14,ప్రభాతవార్తః**




ఈనెల 16న కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్ యటనను వామపక్షాలు తమ నిరసన ద్వారా వ్యతిరేకిస్తున్నాయి. నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ బనగానపల్లెలో మంగళవారం నిరసన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్ హాజరయ్యారు. ఈసందర్భంగా వామపక్షాల నాయకులుమాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామిలు, రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక పా ్యకేజి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అపాలని, కడప ఉక్కుప్రారంభించాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి నిరుద్యోగుల మోసం చేయడం,ప్రభుత్వ సంస్థల ప్రైవేట్‌పరం ఆపాలని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, సిపిఎం నాయకులు సుబ్బయ ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి పి ఎర్రిస్వామి, సిపిఐ మండల సమితి నాయకులు శివనాగయ్య,ఖాదర్, సుబ్రమణ్యం, సిపిఐ నాయకులు గంగన్న, సిపిఎం నాయకులు దస్తగిరి, వామపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి డాక్టర్.జాకీర్ చేయూత

**వెలుగోడు, అక్టోబరు 14, ప్రభాతవార్త :**



పట్టణంలోని సీపీ నగర్ ఉర్దూ ప్రభుత్వ పాఠశాలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్.జాకీర్ హుస్సేన్ పాఠశాల మౌళిక వసతుల కోసం ఆర్థిక చేయూతగా మంగళవారం పాఠశాల హెడ్‌మాస్టర్ రాజేష్‌కుమార్ కు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సిపి నగర్ పాఠవాలలో పేద బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉంటారని వారి విద్యాభివృద్ధి కోసం తన వంతుగా చిరు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. గతంలో పాఠశాలలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరు అయినప్పుడు పాఠశాలలో ఉన్న సమస్యలను గమనించడం జరిగిందన్నారు.,వాటి పరిష్కారం కోసం నేడు ప్రధానోపాధ్యాయుడుకు రూ.3 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. డాక్టర్ చేసిన సహాయానికి విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

**– కోసిగి, కౌతాళం మండలాలకు 512 మంది ఉపాధ్యాయులు కేటాయింపు**

**– హర్షం వ్యక్తం చేసిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు**

**కౌతాళంరూరల్, అక్టోబరు 14, ప్రభాతవార్త ;**




ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని, కోసిగి, కౌతాళం మండలాలకు 512 మంది ఉపాధ్యాయులు కేటాయింపు జరిగిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్, మండల కార్యదర్శి సాయివర్మ పేర్కొన్నారు. మండలకేంద్రమైన కౌతాళంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల సమితి సమావేశం మంగళవారం హనుమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్, మండల కార్యదర్శి సాయివర్మ మాట్లాడుతూ దేశంలోనే అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి, కౌతాళం మండలాల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 2న కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయడంలో మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, దశలవారీగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన జిల్లా విద్యాశఖ అధికారులు మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేశారన్నారు. కోసిగి, కౌతాళం మండలాల్లో ఖాళీగా ఉన్న 512 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. దీంతో విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన విద్య అందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 6,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పీపీపీ విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గురు బసవరాజ్, మహిళా కన్వీనర్స్ షాలిని, రత్న, మహేశ్వరి, లత, నరసింహులు, నూర్, రవి, శివశంకర్, స్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుగంగ ఉపకాల్వల పరిశీలన

**– ఇంజనీర్ శిరీష**

**రుద్రవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**



తెలుగు గంగ ప్రధానకాల్వల కింద ఉన్నటువంటి ఉప కాల్వలను ఇంజనీర్ శిరీష మంగళవారం పరిశీలించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి తెలుగు గంగ ప్రధాన కాల్వలో 3500 క్యూసెక్కుల సామార్థ్యంతో నీరు ప్రవహిస్తుందన్నారు. నీటి సామార్థ్యం ఎక్కువగా ఉన్నందున ఎక్కడైనా కాల్వలకు గండ్లుపడ్డాయా లేదా నీరు వృధాగా పోతుందా అని ఉప కాల్వలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈసాగునీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆమె వెంట తెలుగుగంగ సిబ్బంది ఉన్నారు.

# సిఎం,డిసిఎం చిప్రటాలకు కార్యర్శిలు పాలాభిషేకం

**పత్తికొండ, అక్టోబరు 14, ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటి ముఖ్యమంత్రి చిత్రపటాలకు పంచాయితీ కార్యదర్శులకు ప్రస్తుతం ఉన్న 7244 క్లస్టర్ విధానాలను రద్దు చేసి 13351 గ్రామ పంచాయితీలు స్వతంత్ర పరిపాలన యూనిట్‌గా పరిగణించడం గ్రామ పంచాయితీలు గ్రేడ్స్ కమిటీలో సిఫారసు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తు సి.ఎం. చంద్రబాబు, డి.సి.ఎం.పవన్ కళ్యాన్ చిత్రపటాలకు కర్నూలు జిల్లా పంచాయితీ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ,,రాష్ట్ర ఆర్థిక అధ్యక్షులు మునిస్వామి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. పంచాయితీ కార్యదర్శిలు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లకు క్లస్టర్ విధానం వలన త్వరగా పధోన్నతులు వస్తాయని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగులందరికి సంతోషకరంగా ఉందని ఎంపిడిఓ కవిత తెలిపారు.

# జాబ్‌మేళా ద్వారా 114 మందికి ఉద్యోగాలు..

**– నిరుద్యోగులకు గొప్పవరం జాబ్‌మేళా.. – ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివారెడ్డి**

**ఆదోనిలీగల్, అక్టోబరు 14, ప్రభాతవార్త ;**





ఆదోని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 114 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యోగ మేళాలలో బహుళ జాతీయ 11 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారన్నారు. 220 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. విద్యార్థులను ఇంటర్వ్యూలు చేయగా, వారి నైపుణ్యాలను బట్టి 114 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఇందులో ఎంపికైన వారికి నెలకు రూ.12 వేల నుంచి రూ.24 వేల వరకు జీతంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయన్నారు. నిరుద్యోగులకు జాబ్‌మేళా గొప్పవరమన్నారు. ప్రతిఒక్క నిరుద్యోగ అభ్యర్థి జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్కిల్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సాయితేజ, కళాశాల సిబ్బంది, కో ఆర్డినేటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, సీనియర్ టిడిపి నాయకులు శీలారెడ్డి మృతి

– మాజీ ఎమ్మెల్యే, పలువురు టిడిపి నాయకుల నివాళి – టీడీపీ పార్టీకి తీరని లోటు





**పాములపాడు, అక్టోబర్ 14, (ప్రభాతవార్త):** పాములపాడు మండలం వానాల గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ శీలారెడ్డి (85) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. శీలారెడ్డి గత 40 సంవత్సరాలుగా టిడిపి పార్టీలో పనిచేశారు. ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా, పాములపాడు టిడిపి మండల అధ్యక్షులుగా, 18 సంవత స్రాలు వానాల గ్రామ సర్పంచిగా సర్పంచిగా పనిచేశారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని పార్టీ కోసం పనిచేశారు. గ్రామంలోని రాజకీయపరిణామాలకు అనుగుణంగా తమవర్గానికి అండగా ఉండి రాజకీయంగా కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీకి ఎన్నోవిజయాలు చేకూర్చారు. ఈమృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుమారుడు వెంకటరెడ్డికి, కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచారు. శీలారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. బైరెడ్డితో జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ మెంబర్ కురువ రమేష్, సీనియర్ నాయకులు కురువ యల్లయ్య, మండల టిడిపి కన్వీనర్ రవీంద్రనాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, నాయకులు శివశంకర్ స్వామి, మధుసూధన్‌రావు, రామకృష్ణ, శంకర్‌రెడ్డి, మనోహర్, సన్నీ, వివిధగ్రామాల నాయకులు శీలారెడ్డి మృతికి నివాళ్లు అర్పించారు.


## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

– ఎస్ ఐ రాంమోహన్‌రెడ్డి



**మహానంది, అక్టోబర్ 14, ప్రభాతవార్తః** మహానంది మండలంలో దీపావళి పండుగ సందర భ్ంగా బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి అని మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బాణసంచా విక్రయాలు జరిపే నిర్వాహకులు ఖాళీ ప్రదేశాలల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన భద్రత చర్యలు పాటించాలన్నారు. మండే స్వభావం ఉన్న అగ్గి, పెట్రోల్ ఇతర వస్తువులు అనుమతించవద్దన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సి న చర్యలపై అవగాహన ఉండాలన్నారు. అధికారులు సూచించినప్రదేశాల్లోనే బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసే విక్రయాలు చేయాలని తెలిపారు. దుకాణాల మధ్య దూరం ఉండాలని పేర్కొన్నారు. ప్రతిదుకాణం వద్ద రెండు బకెట్లు పొడి ఇసుక నీరు అందుబాటులో ఉంచాలన్నార. నిబంధనలు పాటించనివారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హిందీ టీచర్‌గా బాధ్యతలు చేపట్టిన జక్కియా సుల్తానా



**పగిడ్యాల, అక్టోబరు 14,ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాలలో మంగళవారం స్కూల్ అసిస్టెంట్ (హిందీ) జక్కియా సుల్తానా పాఠశాల ప్రదానోపాధ్యాయులు కె.మధుసూధనరావుకు జాయినింగ్ రిపోర్టు అందజేసిన అనంతరం విదులలో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ (హిందీ) ఉల్ఫత్ ఉన్నీషా నందికొట్కూరు మండలం వీపనగండ్ల జెడ్పీపాఠశాలకు బదిలీపై వెళ్లారు. అమె స్థానంలో ఆహోలహర్వి మండలం అర్థగేరి జెడ్పీపాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వచ్చిన స్కూల్ అసిస్టెంట్ (హిందీ) జక్కియాసుల్తానా విదుల్లో చేరడంతో విద్యార్థులు ఎస్‌పిఎల్, ఎఎస్‌పిఎల్, బొకెనే అందజేశారు. జక్కియా సుల్తానాకు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మహానందిలో ప్రముఖుల పూజలు



**మహానంది, అక్టోబర్ 14, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. మంగళవారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు సుధీర్‌లు మహానందికి వచ్చారు. వీరికి ఆలయ ముఖ మండపం వద్ద సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్యలు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీసహిత మహానందీశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేంద్రశర్మ, హనుమంతరావుల వేద ఆశీర్వవచనం మధ్య కండువా కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జిఎస్టీ సంస్కరణలు దేశ పురోగతికి ఊతమిస్తాయి

– రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వెంకటబసవరావు



**కర్నూలు విద్య, అక్టోబర్ 14,ప్రభాతవార్తః** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జిఎస్టీ సంస్కరణలు దేశ పురోగతికి ఊతమిస్తాయని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి వెంకట బసవరావు ఆశాభావం వ్యక్తం చేశారు. యూనివర్శిటి ఇంజనీరింగ్ కళాశాల అడిటోరియంలో మంగళవారం ఎన్ఎస్ఎస్, కామర్స్ విభాగం వారు నిర్వహించిన సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాధ్యతగలిగిన పౌరులుగా దేశంలో అమలవుతున్న వివిధ సంస్కరణల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరం అన్నారు. ఈదిశగా యూనివర్శిటిలో వివిధ కార్యక్రమాలకు రూపకల్పన చేసిన అధ్యాపకులను వీసీ అభినందించారు. కర్నూలులో దేశ ప్రధాని నరేంద్ర మోదీ జిఎస్టీ 2.0కి సంబంధించిన కార్యక్రమంలో ఈనెల 16న పాల్గొనడం సంతోషకరమని వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్ పేర్కొన్నారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఇ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ జిఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈసందర భ్ంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వపు పోటీల్లో విజేతలకు వీసీ ఆచార్య వెంకటబసవరావు బహుమతి ప్రధాన చేశారు. ఈకార ్యక్రమంలో వర్శిటి కామర్స్ విభాగ అధ్యాపకులు డా.మోజేస్, డా.లీలాకుమారి, డా.భారతి, డా.యుగంధరుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్లు పాల్గొన్నారు.

## పాపను చదివించు దేశభవిష్యత్తు వెలిగించు



**క్రిష్ణగిరి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** పాపను చదివించు దేశభవిష్యత్తును వెలిగించాలని ఐ.సి.డి.యస్ అధికారులు, టి.డి.పి నా యకులు పత్తికొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ యస్.కె నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షుడు దామోదర్ నాయుడు, టి.డి.పి సీనియర్ నాయకుడు మర్రిశ్రీరాములు, తెలుగుయువత నాయకులు రఫీసాహెబ్ ప్రధాన కార్యదర్శి గురుస్వామిఅన్నారు. మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో పోషకాహార మాసోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాలు ఐ.సి.డి.యస్ అదికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, చిన్నపిల్లలు, బాలింతలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు మంచి ఆ రోగ్యంగా ఉంటారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ఆడపిల్లలను ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. ఇంటికి ఆడపిల్లనే వెలుగు అన్నారు. వారిని మంచిగా తీర్చిదిద్దితే దేశం బాగుపడుతుందన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అప్పుడే సమసమాజంసాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్ సి.డి.పి.ఓ లూక్, సూపర్‌వైజర్లు సునీత, సుగుణ, సరస్వతి, శ్రీదేవి, పద్మావతి, అంగన్‌వాడి కార్యకర్తలు రజినీదేవి, గంగభవాని పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**కొలిమిగుండ్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి దేవాదుల పవన్ గోపాల్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 16వ తేదిన ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో బహిరంగంగా వాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చేవిధంగా ఆయన తెలపాలని ఈసందర భ్ంగా డిమాండ్ చేశారు. వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి జిల్లా నాయకులు గజ్జెల పెద్దయ్య, మండల నాయకులు మెడకట్టు కంబగిరి స్వామి, రాంమూర్తి, సుధాకర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను రక్షించుకుందాం - చదివిద్దాం ..!

**గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త ః**

గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ల ఆద్వర్యంలో సాగిన బాలికలను రక్షించుకుందాం – చదివిద్దామనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం గుడిపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశానిద్దేశించి పాఠశాల ప్రధానోపాద్యాయులు మాట్లాడారు. రక్షిద్దాం .. చదివిద్దాం అనేది బాలికల విద్య రక్షణకు సంబంధించిన ఒక నినాదమన్నారు. చాలికలను రక్షించడం వారి చదువకు ప్రోత్సహించడం అనేది సమాజం యొక్క సామూహిక భాద్యతగా పరిగణించబడు తుందన్నారు. ఇలాంటి వాటిపై కూటమి ప్రభుత్వాలు బెటీ బచావో .. బేటీ పడావో వంటి కార్య క్రమాలను నిర్వహించడం మంచి శుభసూచకమన్నారు. అంతే గాక వీటిపై సమాజంలో అవగాహన కల్పించడం కూడా ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రామేశ్వరీ, క్రిష్ణమ్మ, రామాంజనమ్మ, ఎం.చిట్టమ్మలు పాల్గొన్నారు.

## బ్లాక్ బెర్లీ పొగాకు సాగు నిషేదం

– వ్యవసాయ అధికారిని సుమితి

**రుద్రవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**



ప్రభుత్వం బెర్లీ పొగాకు సాగును పూర్తిగా నిషేధించిందని మండల వ్యవసాయ అధికారిని సుమతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో పొగాకు సాగుచేస్తున్న రైతులు బ్లాక్ బెర్లి పొగాకును పూర్తిగా నిషేదం చేయాలని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జివోఆర్‌టి-740 ప్రకారం నిషేధించిందన్నారు. నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. రైతులు, కంపెనీలు తప్పని సరిగా ఎంవోయు/100శాతం బై బ్యాక్ ఒప్పందాలు చేసుకోవా లన్నారు. కంపెనీలు బైబ్యాక్ ఒప ్పందం ఉల్లంఘిస్తే అలాంటి కంపెనీ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయన్నారు. రైతులు ఒప్పందం లేకుండా సాగుచేస్తే ఆ పొగాకు నిల్వల విక్రయం కోసం ప్రభుత్వం ఎటువంటి బాధ్యత వహించదన్నారు. బెర్లీ పొగాకు నిషేధానికి సంబంధించిన చర్యలు ఈ పంట పూర్తిగా నిషేధించబడుతుందన్నారు. పొగాకు కంపెనీలు రైతులను ప్రోత్సహించరాదన్నారు. కంపెనీలు ఎంవోయు/బై బ్యాక్ ఒప్పందాలు చేయరాదన్నారు. ఈపంటపై వారానికి ఒకసారి నివేధికలు సేకరించడం జరుగుతుందన్నారు. అకస్మిక పర్యటనలు, తగాదాలు పరిష్కరించడం, పొగాకు నర్సరీలు వెంటనే నాశనం చేయడం, మండలస్థాయి కార్యకలాపాలు, నర్సరీలు, వ్యాపారులు, మధ్యవర్తులను గుర్తించడం అటువంటి వారికి నోటీసులు ఇవ్వడం రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## ప్రధాన మంత్రి గో బ్యాక్ సిపిఐ

**కొలిమిగుండ్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**




కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండలంలోని సిపిఐ, ఏఐటియుసి, రైతు సంఘం ఆధ్వర్యంలో గో బ్యాక్ నరేంద్రమోడీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారతప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామిలు, రాయలసీమ ఉత్తరా ంధ్రలకు ప్రత్యేక ప్యాకేజి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అపాలని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ సంస్థల ప్రైవేటు పరం ఆపాలని పలు అంశాలపై వారు డిమాండ్ చేశారు. ఏఐటియుసి మండల సమితి సభ్యులు మహేష్, రైతు సంఘం సభ్యులు పెద్దయ్య, బికె నరసింహులు, గొల్ల సూర్యుడు పాల్గొన్నారు.

## పాములపాడు ఆదర్శపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

**పాములపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**



ఇటీవల కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్-19 ఎస్‌జిఎఫ్ సెలెక్షన్‌లో వివిధ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి పాములపాడు ఆదర్శపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. సాఫ్ట్‌బాల్‌లో ఎం జీవన్ కుమార్, క్రికెట్‌లో ఏ జయంతు అచారి, బాల్ బ్యాడ్మింటన్‌లో కె ప్రణయ్, ఎం సందిప్, పి ప్రసన్న లక్ష్మీ, త్రోబాల్‌లో ఎం ఈశ్వర్, ఏ అశోక్, క్యారమ్స్‌లో కే సంతోష్, షటిల్‌లో కె ప్రణయ్, ఎం సందిప్, ఎస్ ఈశ్వర్‌లు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు క్రీడలు క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటాయని భవిష్యత్తులో రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయికి వెళ్లెందుక మరింత కృషిచేయాలని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థులు ఎంపిక



**రుద్రవరం, అక్టోబర్ 14, ప్రభాతవార్తః** రుద్రవరం ఆదర్శపాఠశాల మరియు కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయి బేస్‌బాల్ పోటీల్లో గెలుపొందారు. మంగళవారం ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కర్నూలులో జరిగిన బేస్ బాల్ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిలో ఇంటర్ రెండవ సంవత స్రరం విద్యార్థిని బి పూజిత, ఇంటర్‌మొదటి సంవత స్రరం విద్యార్థిని ఎం ఉదయబాను పథకాలను సాధించారన్నారు. ఈవిజయం సాధించిన విద్యార్థులు రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన బోతున్నారని పిడి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జాతీయస్థాయికి వెళ్లాలనే ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు.

## బస్సులు రాక అవస్థలు పడుతున్న క్రిష్ణగిరి మోడల్‌స్కూల్ విద్యార్థులు

– ప్రమాదమని తెలిసిన తప్పని పరిస్థితుల్లో ఆటోలో వెళ్తున్న విద్యార్థులు..



**వెల్దుర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** కర్నూలు నుంచి క్రిష్ణగిరి సర్వీసు తిరుగుతున్న కర్నూలు-2 డిపో బస్సు గత రెండు రోజులుగా వెల్దుర్తికి రాకపోవడంతో వెల్దుర్తికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారిని చదివించేందుకు తల్లితండ్రులు ఆటోలలో పంపిస్తున్నారు. ప్రమాదమని తెలిసిన తప్పని పరిస్థితుల్లో ఇలా ఆటోలలో పంపిస్తున్నామన్నారు. వారు క్షేమంగా వెళ్లి తిరిగి వచ్చేంత వరకు భయంతో ఉంటున్నామన్నారు. తమ పిల్లలకు బస్‌పాస్‌లు ఇప్పించామని ఇలా బస్సులు రాకపోవడంతో ఆటోలకు వందల రుపాయలు చెల్లించి బడికి పంపాల్సి వస్తుందన్నారు. బస్సు సర్వీసు శుక్రవారం వరకు పునరుద్దరించలేమని ప్రధాని పర్యటన ఉందని ఆర్‌టిసి అధికారులు తల్లితండ్రులకు ఫోన్‌లో చెప్పారన్నారు.

## రాయితీ శనగ విత్తనాలు పంపిణీ



**కోవెలకుంట్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త :** పట్టణంలో మార్కెట్‌యార్డు నందు రబీకి అవసరమైన శనగలను రాయితీతో మార్కెట్ యార్డు చైర్మన్ మదులతపంపిణీ చేశారు. 2025న2026 సంవతనరమునకు గాను కోవెలకుంట్ల మండలలోని రబీ రైతులకు ప్రభుత్వం అందించిన రాయితీ శపగవిత్తనాలను చైర్మన్ అందించారు. సింగిల్ విండో అద్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి మార్కెట్ యార్డు సెక్రటరీ నారాయణస్వామిఎఓ సుదాకరరెడ్డి నాగేంద్రప్రసాదు, జ్యోతిఏఈఓలు రమణ, దివ్యవ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సు



**వెలుగోడు, అక్టోబరు 14, ప్రభాతవార్త :** రైతులకు కృషి విజా ్ఞన కేంద్రం యాగంటిపల్లె వారి అధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సును వెలుగోడు అర్‌బీకే సబ్ సెంటర్ యందు ఏఓ స్వాతి అధ్యక్షతన నిర్వహించారు. హాజరైన శాస్త్రవేత్తలు ధనలక్ష్మీ, వెంకట మరణలు మాట్లాడుతూ రైతులు సకాలంలో భూసార పరీక్షలు నిర్వహించి దాని ఫలితాలకు అనుగుణంగా జీవ నియంత్రణ పద్దతుల ద్వారా సహజ వ్యవ సాయం చేయాలని సూచించారు. రైతులు కృతిమ వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలని తద్వారా ప్రజలకు పౌష్టికరమైన అహార పదార్థాతులు అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం జరుగుతుందన్నారు. బాలరాజ్, డీఆర్పీ ఉమామహేశ్వరీ, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కై సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్..

– నైపుణ్యత మెరుగు పరుచుకోవాలి – సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అండ్ మాస్టర్ మోటివేటర్ గౌతమి

– గౌతమిని అభినందించిన కిడ్స్ గ్లోబల్ రూట్స్ స్కూల్ అండ్ కాలేజ్ అధినేత కేశవ నారాయణరెడ్డి



**ఆదోనిటౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త ;** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ అత్యవసరమని, ప్రతి విద్యార్థి నైపుణ్యత మెరుగుపరుచుకోవాలని సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అండ్ మాస్టర్ మోటివేటర్ గౌతమి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కిడ్స్ గ్లోబల్ రూట్స్ స్కూల్ అండ్ కాలేజ్‌లో విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై ఆమె ట్రైనింగ్ ఇచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కిడ్స్ గ్లోబల్ రూట్స్ స్కూల్ అండ్ కాలేజ్ అధినేత కేశవ నారాయణరెడ్డి మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కై వినూత్నంగా సరికొత్త ఆవిష్కరణలతో సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులు వారి లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ప్రణాళికతో కూడిన రచనతో అనుకున్న గమ్యాన్ని చేరుకోగలుగుతారన్నారు. విద్యార్థులతో పాటు కాలేజ్ ప్రిన్సిపాల్ అయ్యప్ప, అధ్యాపక బృందం పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ప్రధానమంత్రి సభను విజయవంతం చేయండి..!

– హొళగుంద మండల టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవిందగౌడ్

**హొళగుంద, అక్టోబరు 14, ప్రభాతవార్త ;**



ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్నూలులో జరిగే సభను విజయవంతం చేయాలని హొళగుంద మండల టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవిందగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలూరులో ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆలూరు తేదేపా ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూటమి నాయకుల సమన్వయకమిటీ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థిక బలహీనవర్గాల, చేనేత, జౌళిశాఖ మంత్రివర్యులు సవిత, రాష్ట్ర శెట్టి బలిజ చైర్మన్ సత్తిబాబు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఈడిగ రాజేంద్రగౌడ్, ఈరన్నగౌడ్, సీనియర్ నాయకులు, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప పాల్గొన్నారు.

## వాల్మీకుల ఎస్టీ పునరుద్దరణపై ప్రధాని స్పష్టత ఇవ్వాలి

– ఎంవిఆర్‌పిఎస్ రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి రాంభూపాల్

**అవుకు రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**



భారత ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో బహిరంగగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయం తేల్చిచెప్పాలని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి రాంభూపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం అవుకు మండలం సుంకేసుల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో ప్రధాని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామి ఇచ్చారని 2024 వరకు ఆయన ప్రధానిగా ఉన్నా మాపై దృష్టిపెట్టలేదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రభుత్వంలో కలిసి పనిచేస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానిగా నరేంద్ర మోడీ ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. దశాబ్దాలుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల సమయంలో నాయకులు వాగ్దానాలు చేయడం అధికారంలోకి రాగాఏ వాల్మీకుల ఎస్టీ అంశం మరిచిపోవడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్రంలో ఉన్న ఆర్‌జిఐ, ఎస్టీ, ఎస్సీ కమిషన్‌ను ఒప్పించి వాల్మీకులను ఎస్టీలో చేరిస్తే వాల్మీకుల కుల బిడ్డలు ఊపిరి ఉన్నంత వరకు మీ ఫోటోలు ఇళ్ళల్లో పెట్టుకుంటారన్నారు. కార్యక్రమంలో మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి మండల అధ్యక్షుడు మధుసూధన్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, శివరామయ్య, జి రమేష్, సుబ్బరామయ్య, రామ సురేంద్ర, మాధవ, సురే ంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉన్నతికి పరన్సాలిటి డెవలప్‌మెంట్ ముఖ్యం

– వాణిజ్య అధ్యాపకులు డా.బి ప్రతిమ

**కర్నూలు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్తః**



విద్యార్థి జీవితంలో తన ఉన్నత స్థితికి చేరుకోవాలంటే పర్సనాలిటి డెవలప్‌మెంట్ ముఖ్యమని రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం అధ్యాపకురాలు డా.బి ప్రతిమ పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి కళాశాల విభాగం సమన్వయకర్త డా.వై రాజేంద్ర అధ్యక్షతన వ్యక్తిత్వం వికాసం మీద అవగాహన సదసు ్స నిర్వహించారు. ఈసందర భ్ంగా ప్రధాన వక్తగా హాజరయిన డా.బి ప్రతిమ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని ఈదేశంలో మంచి ఉద్యోగ అవకాశాలు రావాలంటే విద్యార్థులు తప్పకుండా పర్సనాలిటి డెవలప్‌మెంటు మీద ప్రత్యేక శ్రద్దపెట్టాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈమధ్యకాలంలో విద్యార్థులు హెయిర్, డ్రెస్ మెయింటెన్స్‌లో చాల తేడాలు ఉన్నాయని ఈవన్ని కంపెనీ హెచ్‌ఆర్‌లు గమనిస్తున్నారన్న విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఏ సందర్భంలో ఏ డ్రస్ వేసుకోవాలో కూడ తెలిసి ఉండాలన్నారు. డీన్ డాక్టర్ అక్తర్ బాను మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటి విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుని విద్యార్థులు ఎక్కడైనా ఇంటర్వ్యూలకు వెళ్లినప్పుడు మొదట్లోనే గమనిస్తుంటారన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి ఎగ్జామినేషన్స్ డీన్ డా.నాగరాజు శెట్టి, క్లస్టర్ యూనివర్శిటి ఓఎస్‌డి డా.ఎస్ఎం బాష, డా.మల్లయ్య, డా.నాగ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలును సస్పెండ్ చేయాలి

– లేని పక్షంలో డిఈఓ కార్యాలయం ముట్టడి

**పత్తికొండ, అక్టోబరు 14, ప్రభాతవార్త :**



స్తానిక ప్రభుత్వ పాఠశాలలో లెక్కల మాస్టర్ విద్యార్థులను చితక బాధిన విషయంలో ప్రధానోపాధ్యాయురాలు పంచాయితీ పేరుతో రూ.45 వేలు వసూలు చేసి భాధిత విద్యార్థులకు రూ.4 వేలు ఇచ్చి మిగిలిన మొత్తాన్ని ఆమె స్వాహ చేసిందని దీనిపై విచారణ చేసి హెచ్‌ఎంను స్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముట్టడిస్తామని కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడు మహేందర్‌నాయుడు డిఎస్‌ఎఫ్‌జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ నాయుడు డిమాండ్ చేశారు. పాఠశాలలో ఏ చిన్న సమస్య వచ్చిన పంచాయితీ పేరుతో హెచ్‌ఎం డబ్బులు వసూలు చేస్తు అక్రమాలకు పాల్పడుతున్నదని వారు ఆరోపించారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి వెంటనే హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## మగ పిల్లలు పుట్టలేదని మనస్తాపం చెంది..

– రైలు కింద పడి యువకుడు మృతి



**ఆదోనిలీగల్, అక్టోబరు14, ప్రభాతవార్త;** తనకు మగ పిల్లలు పుట్టలేదని మనస్తాపం చెందిన యువకుడు గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మదిరి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంపల ఈరప్ప కుమారుడు కొరియ గంపల సోమ(31) అనే యువకుడు ఇస్వీ ఆర్‌ఎస్ దగ్గర కి.మీ.నంబర్ 501/18-20 వద్ద మంగళవారం మధ్యాహ్నం 1;05 గంటలకు గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. గత ఎనిమిది ఏళ్ల క్రితం వివాహమయ్యిందని, ఏడాదిలోపు కుమార్తె పుట్టిందని, అప్పటి నుంచి మగ పిల్లలు పుట్టలేదని కుటుంబ సభ్యులతో పలుమార్లు మృతుడు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె ఉంది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# వార్తకు స్పందన.. కదిలిన అధికార యంత్రాంగం

- వెల్దుర్తి పట్టణంలో పారిశుద్ధ్యపనులు,అనుమానస్పద కేసుల్లో రక్తనమునాల సేకరణ...
- గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యవివరాలపై ఆరా తీసిన వైద్యసిబ్బంది...



**వెల్దుర్తి, అక్టోబర్14, ప్రభాతవార్త**

వెల్దుర్తి మండలంలో మళ్లి విజృంభించిన డెంగీ జ్వరాలు శీర్షికన వెలువడిన కథనంతో కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు మండల అధికారులు స్పందించారు. వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డు, అంబేద్కర్ గురుకులబాలికల పాఠశాల, రామళ్లకోటలోని పలు వార్డులలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మంగళవారం సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్యకార్మికులచే పారిశుద్ధ్యపనులు చేయించారు. పిచికారి చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనుమానస్పద కేసులకు సంబంధించి రక్తనమునాలను సేకరించారు. ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. వారికి సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలపై అవగాహన కల్పించారు. దోమ కాటు వలన డెంగీ జ్వరాలు వస్తాయని, రక్తకణాలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. మీ నివాస ప్రాంతాల చుట్టూ మురికనీరు నిల్వ ఉంటే వాటిని తొలగించేందుకు సంబంధిత గ్రామపంచాయతీ అధికారులకు తెలపాలన్నారు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యులకు చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్‌లు యం. మోహన్, ఆర్. అన్నమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు సుధారాణి, శోభారాణి, ఏఎన్ఎంలు విక్టోరియా, లలిత, విజయ, వరలక్ష్మీ, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రదాన మంత్రిసభకు ట్రాపిక్ సమస్యలేకుండా చేయండి

**నంద్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్తప్రతినిధి**



ఉమ్మడి కర్నూలు జిల్లాలకు ఈ నెల 16న రానున్న బారత ప్రదాన మంత్రి నరేంద్రమోడా సభకు విజయవంతమునకు ట్రాపిక్ సమస్య రాకుండా చూడాలని రోడ్డు భవానలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి రవాణ శాఖ మంత్రితో చర్చించారు. మంగళవారము రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద కమాండు కంట్రోల్ సెంటరులో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి చర్చించారు. ఈసందర్భముగా మంత్రి బిసి మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బస్సుల, ఏర్పాటు చేయడము బస్సుల రూట్ మ్యాప్ పార్కింగ్ స్థలాలు ఏర్పాటుపై ఇద్దరు మంత్రులు చర్చించారు. ట్రాపిక్ సమస్య లేకుండా సభా వేదికకు ముందుగనే బస్సుల్లో ప్రజలు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బారీ జనం తరలివచ్చే అవకాశము ఉన్న క్రమంలో అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో సరిపడ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. సభకు వచ్చే వారిని పికప్ చేసుకోవడము తిరిగి వారి గమ్యానికి చూర్చే వరకు బాద్యతతో వ్యవహరించాలన్నారు. ఈసమావేసము మంత్రులతో పాటు ఎమ్మెల్సీ బీద రవీంద్ర యాదవ్ ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యం తదితరులు ఉన్నారు.

# జిల్లా గిరిజన సంక్షేమ ఆఫీసర్ గా డి సురేష్

**కర్నూలు అర్బన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ అధికారిగా దేవల్ల సురేష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లా జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న దేవల్ల సురేష్ కర్నూలు డి టి డబ్ల్యూ ఓ గా పదోన్నతి పొందడంపై హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా దేవల్ల సురేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ హాస్టల్లో వసతులు మెరుగుపడేలా వారికి, ఎలాంటి అసౌకర్యం రాకుండా గిరిజన సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తానని తెలిపారు.

# వనభోజన కరపత్రాన్ని ఆవిష్కరించిన.. ఎం పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు అక్టోబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి :**

ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్వర్యంలో జరిపే కార్తీక వనభోజన కరపత్రాన్ని ఈ రోజు ఉదయం పంచాలింగాల లోని వారి నివాసం వద్ద ఎంపీ బస్తిపాటి నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. నవంబరు 2 వ తేదీన శ్రీ భీరలింగేశ్వర స్వామి దేవాలయం పెద్దపాడు రోడ్డులో ఎపి మోడల్ స్కూల్ దగ్గర జరిగే కార్తీక వనభోజన కార్యక్రమంలో కురువ కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కె. రంగస్వామి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ, ప్రదానకార్యదర్శి అనిత, జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, బి. వేంకటేశ్వర్లు, పాల సుంకన్న, కె. సి. నాగన్న, తవుడు శ్రీనివాసులు, పెద్దపాడు పుల్లన్న, పర్ల చిరంజీవి మద్దిలేటి, బి. బాలరాజు, బి. తరుణ్, ఆటోగ్యారేజ్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కురువ కులస్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సవితమ్మ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హిందూపురం ఎంపీ పార్థసారథి ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు కర్నూలు జిల్లా కురువ సంఘం కమిటీ సభ్యులు తెలిపారు

# శ్రీసుంకులమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**తుగ్గలి, అక్టోబరు 14, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రాతన కొత్తూరు గ్రామ చివర అటవి ప్రాంతంలో వెసిన శ్రీ సుంకులమ్మ దేవతను ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి దంప్ తులు మంగళవారం దర్శించుకు న్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టి తమ మొక్కును చెల్లించుకున్నారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటీశ్వర్‌రావు, ఎద్దులదొడ్డి రామయ్య, రామనాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షుని, జిల్లా ఇంచార్జీ మంత్రిని కలిసిన జంగమ మహేశ్వరులు

**కర్నూలు విద్య, అక్టోబర్ 14. ప్రభాతవార్త:**

ఎన్నికల్లో ఇచ్చిన హామి జరిగిన అన్యాయం శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యత్వం విశేషం గురి ంచి చేసిన తప్పనిసరిగా అందుకు సంబంధించి అర్డినెన్స్ ఇవ్వాలని దాని వల్ల ప్రతిసారి ఏదో ఒక జంగమయ్యకు పదవి దక్కుతుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడులను జంగమ మహేశ్వరులు, వీరశైవ లింగాయతులు కోరారు. మంగళవారం స్టేట్ గెస్ట్‌హౌస్ కర్నూలు నందు శ్రీనివాసరావును, నిమ్మల రామానాయుడును కలిసి ఎన్నికల్లో ఇచ్చిన హామిని, జరిగిన అన్యాయంపై గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జంగం మహేశ్వర సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెపి మల్లిఖార్జునయ్య, కార్యాధ్యక్షులు యుఎం రుద్రయ్య, జంగమ సాధికారిక సభ్యులు జై చంద్రశేఖర్ అయ్యగారు, వీరశైవ లింగాయత్ సమాజం నుండి ఏజి మల్లిఖార్జునప్ప, కల్లూరు చంద్రశేఖరప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మదాసికురువ మ్రదారి కురువ కుల పత్రాలు వెంటనే జారీ చేయాలి..

: ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి..

: మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస రావు కి వినతి పత్రం అందజేత..

**కర్నూలు అక్టోబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్రంలో మదాసి మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ విషయంలో జరుగుతున్న జాప్యం పై మంత్రి వర్యులు మరియు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న మాట్లాడుతూ గతంలో మా కులస్తులకు 1956 నుండి 1985 వరకు మదాసి కురువ, మదారి కురువ ఎస్ సి ఇచ్చారు, 1986 నుండి 2000 వరకు తప్పుగా కురువ బీసీ అని ఇచ్చారు, 2001 నుండి 2025 ఇప్పటి వరకు కురుబ బిసి ఇచ్చి రెవెన్యూ అధికారులు కుల మార్పిడి చేస్తున్నారని, ఒకే కులానికి చెందిన వారికి మూడు రకాల కుల పత్రాలు ఇస్తున్నారని భారతదేశంలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఏ కులానికి లేదని ఆవేదన తెలియజేయడం మైనది, మదాసికురువ మదారి కురువ లకు కుల సర్టిఫికెట్ జారీ విషయంలో రెవెన్యూ శాఖ నుండి జరుగుతున్న జాప్యం తొలగించి, తక్షణ చర్యలు తీసుకోవలసిందికోరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలో మదాసి కురువ మదారి కురువ వర్గానికి చెందిన ప్రజలు చాలా కాలంగా ఎస్సీ కుల సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే, స్థానిక రెవెన్యూ అధికారులు ఈ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతేకాక, కొందరు అధికారుల నిర్లక్ష్యం లేదా అవగాహన లోపం కారణంగా, మదాసి మదారి కురువ (ఎస్సీ) వర్గానికి చెందిన అభ్యర్థులకు ఎలాంటి విచారణ లేకుండా కురు బ కురుమ (బిసి .బి .11) కుల సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. దీని వలన విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలలో హక్కుగా దక్కాల్సిన ప్రయోజనాలు కోల్పోతున్నారు. అందువల్ల, మదాసి కురువ మదారి కురువ వర్గానికి సంబంధించి సరైన కుల ధృవపత్రాల జారీకి తగిన ఆదేశాలు జారీ చేసి, అధికారులు జాప్యం లేకుండా న్యాయం చేయాలని, అదేవిధంగా, ఈ అంశాన్ని గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు 16వ తేదీన కర్నూలుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కూడా నివేదించి, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భరత్ కుమార్, జయ ప్రకాష్, రాయలసీమ రవి కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు..



# బుడగ జంగ కులస్థులకు ఎస్సీ సర్టిఫికెట్‌లు ఇప్పిస్తా : ఎంపీ బైరెడ్డి శబరి

**కర్నూలు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



బుడగ జంగ కులస్థులకు ఎస్సీ సర్టిఫికట్ తప్పకుండా ఇప్పిస్తానని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తెలిపారు. కర్నూలు నగరంలోని కల్లూరు వద్ద నున్న శ్రీనివాసనగర్‌లో బేడ బుడగ జంగం కాలనీని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించారు. బేడ బుడగ జంగ కులస్థులు సమస్యలు తెలుసుకునేందుకు ఆమె వారి ఇంటివద్దకు వెల్లి వారి పరిస్ ్థతులు తెలుసుకున్నారు. బుడగజంగం కులస్థులకు గతంలో ఎస్సీ సర్టిఫికెట్‌లు వుండేవని అవి రద్దు అయినప్పటి నుంచి వీరు అన్నివిధాల నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు. తాను ఎంపీ పదవులో ఉన్న సమయంలోనే వీరికి ఎస్సీ సర్టిఫికెట్‌లు ఇప్పిస్తానని ఆమె హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుడగజంగం కులస్థులను ఎస్సీలుగా గుర్తించి అసె ంబ్లీ తీర్మాణం చేసి ఢిల్లీకి పంపారని ఆర్‌జిఐ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. తాను ఆర్‌జిఐకి స్వయంగా వెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో టి మనోహార్, రంగస్వామి, చింతలయ , చిన్నరాముడు, సుంకన్న, అంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాలవర్షంతో తడిసిన.. మొక్కజొన్న పంట

## : ఆందోళన చెందుతున్న మొక్కజొన్న రైతులు

**పగిడ్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్త**


అకాలవర్షం పడటంతో నూర్పిడి చేసి అరబెట్టిమొక్కజొన్న పంట తడిస ి ముద్దైపోయిన సంఘటన పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. రైతులు సాగుచసిన పంట నూర్పిడిచేసి గ్రామంలో ఆరబెట్టుకోవడానికి సరైన వసతిలేనందున లక్ష్మాపురం అంచవద్ద కాళీగా ఉన్న పొలంలో శుభ్రం చేసుకొని మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులు పంటనూర్పిడి చేసి అరబెట్టుకున్నారు. మొక్కజొన్న పంటకు ఆశించిన ధరలేకపోవడంతోపాటు, దిగుబడి కూడా అంతంతమాత్రంగా వున్న నేపథ్యంలో 'మూల్గేనక్కపై తాటికాయ పడ్డ చందంగా " అకాల వర్షంరావడంతో మొక్కజొన్న పంట తడిసిముద్దైందనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# నకిలీ మద్యం బాటిల్‌ను గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్షయాప్

- మద్యం ప్రియులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొండి
- ఎక్సైజ్ సిఐ సతీష్, ఎస్ఐ కమలాకర్

**బనగానపల్లె, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



మద్యం ప్రియులు మద్యం దుకాణాల వద్ద మద్యం తీసుకునే ముందు అది కల్తీయా లేక నాణ్యమైనదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వం వారు తీసుకువచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్‌లోడ్‌చేసుకోవానలి బనగానపల్లె ఎక్సైజ్ సిఐ సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ అదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్‌సురక్ష యాప్ ను ప్రతిఒక్కరు డౌన్‌లోడ్ చేసుకొని మద్యం బాటిల్‌ను స్కాన్ చేస్తే మద్యంబాటిల్ నాణ్యత తెలుసుకోవడానికి వీలు అవుతుందని అలాగే కల్తీ మద్యమా, ప్రభుత్వం తయారుచేసిన మద్యమా అన్న విషయాన్నితెలుసుకోవడానికి వీలుగా ఈయాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని సిఐ సతీష్, ఎస్ఐ కమలాకర్‌లు తెలిపారు. మద్యం ప్రియులు ప్రతి ఒక్కరు చరవాణిలో ప్లేస్‌స్టోర్ ఏపీ ఎక్సైజ్ సురక్షయప్ డౌన్‌లోడ్ చేసుకొని మద్యం దుకాణాల్లో కొనుగోలుచేసి స్కాన్‌చేస్తే నాణ్యత ఉన్న బాటిల్ అన్నవిషయం తెలుసుకోవచ్చున్నారు. అలాగే బెల్టుషాపులు, నాటుసారా అమ్ముతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆ సమాచారాన్ని గోప్యంగా వుంచి నియంత్రణ చేపడతమన్నారు. నకిలీ మద్యం అమ్మినా 8008828467, 9440902589 లను సంప్రదించాలని కోరారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం

**వెల్దుర్తి, అక్టోబర్14, ప్రభాతవార్త**



వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లద్దగిరి రోడ్డు హంద్రీనీవా కాలువ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో బైకిస్టుకు తీవ్రగాయాలై మరణించిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన ఉప్పరి సుబ్బరాయుడు చిన్న కుమారుడు యు. రవితేజ గ్రామం నుంచి పనినిమిత్తం ద్విచక్రవాహనం నడుపుకుంటూ కోడుమూరుకు బయలుదేరాడు. వెల్దుర్తి జాతీయ రహదారి నుంచి లద్దగిరి రోడ్డులో వెళ్తుండగా హంద్రీనీవా కాలువ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టగా రవితేజ(25)కు తీవ్రరక్తగాయాలు అయి అక్కడికక్కడే మరణించాడు. అటుగా వెళ్తున్న వారు చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా వారు పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు. వెల్దుర్తి సిహెచ్‌సిలో మంగళవారం పోస్టుమార్టం పూర్తయ్యాక ఆ యువకుడు మృతదేహాన్ని వైద్యులు కుటుంబ సభ్యులకు అప్పగించగా వారు తమ స్వగ్రామమైన రామళ్లకోటకు తీసుకెళ్లారు. ఇతనికి ఇంకా వివాహం కాలేదని కుటుంబసభ్యులు తెలిపారు. చిన్నవయస్సులో ఇలా దుర్మరణం చెందడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఈ ప్రమాదంపై వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# సమస్యను పిఎం, సిఎం దృష్టికి తీసుకెళ్ళాలని మంత్రికి వినతి పత్రం



**ఆలూరు, అక్టోబరు 14, ప్రభాతవార్త:**

ఎంతో కాలంగా పరిష్కారం కాని మదాసి మరియు మదారి కురువలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతున్న జాప్యం అవుతున్నదని కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, సి. ఎం. చంద్రబాబునాయుడులకు తమ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్ళాలని కోరుతు బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత కు కురువ సంఘం తాలుకా కన్వీనర్ కౌడికి రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యేట మల్లయ్య వినతి పత్రం అందజేశారు. మాదాసి మరియు మదారి వారికి ఎస్సీ సర్టిఫికెట్ జారి చేయడంలో రెవెన్యూశాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదాసి మాదారి కురువ వర్గానికి చెందిన ప్రజలు మంది ఉన్నారన్నారు. మాదాసి మాదారి వారు ఎస్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటే కొంత మంది రెవెన్యూ అధికారులు ఎలాంటి విచారణ చేయకుండా కురువలకు (బీసీ. బి. 11) కుల సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని దీంతో వారు విద్య, ఉద్యోగాలకు దూరం అవుతున్నారని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రంగన్న, హోనుమప్ప, బెల్లంరాజు, ఎండి హోల్లి, సర్పంచ్ సుధాకర్, శ్రీధర్, శరణ, దేవేంద్రప్ప, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈనెల 16న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సభను ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవతం చేద్దామని ఆళ్లగడ్డ తాలూక కో ఆర్డినేటర్ నకా ్క ఆనంద్ బాబు కో-కోఆర్డినేటర్ రాంప్రసాద్, ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర ్మన్ పివి పవన్‌కుమార్‌రెడ్డిలు కోరారు. మంగళవారం వారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నివాసంలో టిడిపి సీనియర్ నాయకులు బార్గవ్‌రాం, యువ నాయుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలతో ఆళ ్లగడ్డ తాలూకలోని ఆరు మండలాల కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయుటకు ప్రణాళికను చర్చించారు. అనంతరం సీనియర్ నాయకులు భార్గవ్ రాం యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, బుచ్చి రాంప్రసాద్, ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ అబ్జర్వర్ పివి పవన్‌కుమార్‌రెడ్డిలను శాలువ, బోకేలతో సన్మానించారు.

